
TELTEL/2021/81079 ఆంధ్రప్రదేశ్
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
CIRCULATED FROM TELANGANA, ANDHRA PRADESH, TAMIL NADU AND KARNATAKA

## యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్-2023 ఫైనల్ రిజల్ట్స్ విడుదలయ్యాయి.




దేశవ్యాప్తంగా అఖిల భారత సర్వీసుల్లో ఉద్యోగుల ఎంపిక కోసం నిర్వహించిన సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ ఫలితాలు విడుదలయ్యాయి. యూపీఎస్సీ మంగళవారం విడుదల చేసింది. మొత్తం 1016 మందిని ఎంపిక చేసినట్లు ప్రకటించింది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ 2023 నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 1వ తేదీన విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నోటిఫికేషన్ ద్వారా 1105 వివిధ సివిల్ సర్వీసులకు చెందిన ఉద్యోగాలు భర్తీ చేయనున్నారు.

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



# దత్తపుత్రా..

## ఒకసారి చేస్తే పొరపాటు, మళ్లీ మళ్లీ చేస్తే అది అలవాటు

- సీఎం జగన్
- చంద్రబాబుకు నాపై కోపం ఎక్కువ రాళ్లు వేయండి..
- అంతమొందించండని పిలుపునిస్తున్నాడు.
- నాలుగేళ్ల కొకసారి కార్లు మార్చినట్లు దత్తపుత్రుడు భార్యలను మారుస్తున్నాడు.
- ఇదేం అన్యాయం అని దత్తపుత్రుడిని అడిగితే ఆయనకు కూడా ఈ మధ్య బీపీ వస్తుంది.
- ఆడవాళ్ల జీవితాలను నాశనం చేయడం, చులకనగా చూడటం తప్పు కాదా?
- భీమవరం 'మేమంతా సిద్ధం' బహిరంగ సభలో సీఎం జగన్




**అక్షరవిజేత, పశ్చిమగోదావరి:** సంక్షేమ, రైతు రాజ్యాన్ని చంద్రబాబు కూటమి అంతం చేయాలని చూస్తోందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి. కూటమి కుట్రలను ప్రజలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. సాధ్యంకానీ హామీలతో బాబు మళ్లీ వస్తున్నాడని.. ఆయనకు ఓటేస్తే పథకాలన్నీ కూడా మునిగిపోతాయని అన్నారు. మీ బిడ్డ వైఎస్ జగన్ పేదలపక్షమని.. తనకు ఓటేస్తే జరుగుతున్న మంచి కొనసాగుతుందని పేర్కొన్నారు

. సీఎం జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర 16వ రోజు మంగళవారం ఉమ్మడి పపశ్చిమ గోదావరి జిల్లాలో కొనసాగుతోంది. భీమవరంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ పై నిప్పులు చెరిగారు. మోసాలు పొత్తులను నమ్ముకొని బాబు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఒక్క జగన్ కు వ్యతిరేకంగా విపక్షాలన్నీ ఒక్కటయ్యాయన్నారు. వీళ్లందరూ నాపై బాణాలు ఎక్కుపెట్టారు. వారి బాణాలు తగిలేవి.. జగన్కా? సంక్షేమ పథకాలకా? అని సభకు హాజరైన ఆవేశ జనవాహినిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. సీఎం జగన్ ప్రసంగం మంచి చేసి మనం.. జెండాలు జతకట్టి వారు తలపడబోతున్న ఎన్నికలు ఇవి పేదలకు, చంద్రబాబు మోసాలకు జరుగుతున్న ఎన్నికలు ఇవి. మీ ఓటు.. ఐదేళ్ల భవిష్యత్తు. ఈ ఎన్నికలు మన

– మిగత 2 లో

## రాష్ట్ర ప్రజలకు సీఎం జగన్ శ్రీరామ నవమి శుభాకాంక్షలు



**అక్షరవిజేత, తాడేపల్లి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి శ్రీరావు నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీరామ నవమి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ శుభాకాంక్షలు తెలిపారు శ్రీ సీతారాముల ఆశీస్సులతో, రాష్ట్రానికి, ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు.. తెలుగువారి తొలి పండుగ ఉగాది తరువాత వచ్చే మరో విశిష్టమైన పండుగ శ్రీరామ నవమి. శ్రీమహావిష్ణువు ఏడో అవతారమైన శ్రీరాముని జన్మదినాన్ని రామ నవమిగా జరుపుకుంటారు. దేశవ్యాప్తంగా కూడా శ్రీరామ నవమి వేడుకను ఎంతో ఘనంగా జరుపుకుంటారు. భక్తి శ్రద్ధలతో రాముణ్ని పూజిస్తారు. సీతారాముల కళ్యాణం, పట్టాభిషేకాన్ని వైభవంగా జరిపిస్తారు. ఏప్రిల్ 17వ తేదీ (బుధవారం) శ్రీరామనవమి పండుగ వచ్చిన సంగతి తెలిసిందే.

## షేర్ ట్రేడింగ్ పేరుతో సైబర్ మోసగాళ్ల కొత్త స్కామ్‌టీ షేర్లలో లాభాలు తెప్పిస్తాం అంటే నమ్మొద్దు



నవీ ముంబైకి చెందిన ఓ వ్యక్తి సైబర్ మోసగాళ్ల బారిన పడి రూ.45.69 లక్షలు పోగొట్టుకున్నాడు. స్టాక్ మార్కెట్ లో షేర్స్ ట్రేడింగ్ ద్వారా అధిక లాభాలు తెప్పిస్తామని అతడికి సైబర్ నేరగాళ్లు ఆశపెట్టారు. సోషల్ మీడియా అకౌంట్స్ తో..

ఈ సైబర్ నేరగాళ్లు ముందుగా వివిధ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లలో ర్యాండమ్ గా అందరికీ స్టాక్ మార్కెట్ లో షేర్స్ ట్రేడింగ్ ద్వారా అధిక లాభాలు తెప్పిస్తామని మెసేజెస్ పెడుతూ ఉంటారు. ఎవరైనా ఆ సందేశాలకు స్పందించి రిప్లై ఇస్తే చాలు. వారిని అధిక లాభాల ఆశ చూపుతారు. షేర్ ట్రేడింగ్ లో పెట్టుబడులు పెట్టాలని ప్రలోభపెట్టి, మంచి రాబడి ఇస్తామని హామీ ఇస్తారు. అలాగే, ముంబైకి చెందిన ఈ బాధితుడిని కూడా వారు సంప్రదించారు. వారిని నమ్మి ఆ 44 ఏళ్ల వ్యక్తి రూ. 45.69 లక్షలు వారు చెప్పిన ఖాతాలకు ట్రాన్స్ ఫర్ చేశాడు. ఆ బాధితుడు మార్చి 2 నుంచి ఏప్రిల్ 14 మధ్య ఆ మొత్తం చెల్లించాడు. ఆ తరువాత, ఆ సైబర్


## బందిపోటు రాజకీయమే బాబు పాలన మార్క్!



**అక్షర విజేత, ఇంటర్నెట్ డెస్క్:** పెత్తందార్ల ముఠా నాయకుడు చంద్రబాబున్న 14 ఏళ్ళ పాలనలో పేదల్ని కొట్టి పెత్తందార్లకు దోచిపెట్టిన చంద్రబాబు చంద్రబాబు స్కిల్ స్కామ్ కు వంతపాడిన పీవీ రమేష్ నీతులు చెప్పటమా? బాబు వయసుకు, మాట్లాడే మాటలకు పొంతన ఉందా? సాక్షి, పలాస: అయ్యా చంద్రబాబూ.. నీ 14 ఏళ్ల అమోఘమైన పరిపాలన రాష్ట్ర ప్రజలకు తెలియంది కాదని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. 'చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నీతోపాటు నీ ముఠాలో ఉన్న ఈనాడు రామోజీరావు, ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ, టీవీ5 నాయుడు ఇలా అందరూ ఈ రాష్ట్రాన్ని ఏవిధంగా దోచుకున్నారో.. రాష్ట్ర భవిష్యత్తును ఎంత నాశనం చేశారో ప్రజలంతా చూశారు. పెత్తందార్ల ముఠాకు చంద్రబాబు నాయకుడనేది ప్రజలందరికీ తెలిసిపోయింది' అని అప్పలరాజు తెలిపారు. చంద్రబాబు స్కిల్ స్కామ్ కు వంతపాడిన పీవీ రమేష్ చంద్రబాబు తొత్తుగా ఉన్న మాజీ ఐపిఎస్ అధికార్ పీవీ రమేష్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి ఏదేదో మాట్లాడాడు. మరి, యువతకు ఉద్యోగాల పేరిట శిక్షణ ఇస్తామంటూ చంద్రబాబు ముఠా స్కిల్డెవలప్మెంట్ స్కామ్కు పాల్పడ్డప్పుడు ఇదే వ్యక్తి ఫైనాన్స్ సెక్రటరీగా ఉన్నాడు. ఆ ప్రోగాలకు సంబందించి నోటీఫైల్ తయారు చేశాడు. నోట్ఫైల్లో పీవీ రమేష్ అనే అధికారి చేతిరాతతో ఏం రాశాడో కూడా అందరం చూశాం.

# స్కిల్ కేసు..


## చంద్రబాబుకు సుప్రీంకోర్టు వార్నింగ్ !



**అక్షరవిజేత, ఢిల్లీ,:** స్కిల్ డెవలప్మెంట్ కేసులో బెయిల్ షరతులు ఉల్లంఘించొద్దని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుకు సుప్రీంకోర్టు వార్నింగ్ ఇచ్చింది. ఈ కేసులో ఏపీ సీఐడీ దాఖలు చేసిన చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్ జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్లతో కూడిన సుప్రీం దర్మానసం మంగళవారం (ఏప్రిల్ 16) విచారణ జరిపింది. పిటిషన్ తదుపరి విచారణను మే 7వ తేదీకి వాయిదా వేసింది. బాబు, ఆయన కుమారుడు లోకేష్ స్కిల్ కేసు దర్యాప్తు అధికారులను బెదిరిస్తున్నారని ఏపీ సీఐడీ తరపు న్యాయవాది సుప్రీం కోర్టు దృష్టికి తెచ్చారు.

– మిగత 2 లో

## ఐఫోన్ కెమెరా తయారీకి భారత కంపెనీలతో ఒప్పందం..



**అక్షర విజేత, ఇంటర్నెట్ డెస్క్:** ప్రపంచ నం.1 కంపెనీ అయిన యాపిల్ భారత్లో కార్యకలాపాలపై ఆసక్తిగా ఉందని తెలుస్తుంది. తాజాగా బఫోన్ కెమెరా మాడ్యుల్స్ సరఫరా చేసేందుకు భారత కంపెనీలతో యాపిల్ ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు తెలిసింది. ఈమేరకు కొన్ని మీడియా సంస్థలు వార్తాకథనాలు ప్రచురించాయి. ఐఫోన్ కెమెరా మాడ్యుల్స్ తయారీకి టాటా గ్రూప్నకు చెందిన టైటాన్ కంపెనీతో, మురుగప్ప గ్రూప్తో యాపిల్ చర్చలు జరుపుతున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. ఒకవేళ ఈ ఒప్పందం కుదిరితే కుపెర్టినో కంపెనీ తన కార్యకలాపాలను చైనాతోపాటు భారత్లో విస్తరించే అవకాశం ఉ న్నట్లు సమాచారం. ఈ కుపెర్టినో కంపెనీ చైనాలో ఐఫోన్ కెమెరాలను తయారుచేస్తోంది. ఈ ఒప్పందానికి సంబంధించి మరో 5-6 నెలల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు ఈ వ్యవహారంతో సంబందం ఉన్న వర్గాలు తెలిపాయి. టైటాన్ గడియారాలు, ఇతర ఆభరణాల తయారీలో ప్రత్యేకత చాటుకుంటోంది. చెన్నై ప్రధాన కార్యాలయంగా ఉన్న మురుగప్ప గ్రూప్నకు ఇంజినీరింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, కెమికల్స్ రంగంలో 100 ఏళ్ల అనుభవం ఉంది. ఈనేపథ్యంలో ఈ కంపెనీతో ఒప్పందం ఖరారు చేసుకోవచ్చని పరిశ్రమ వర్గాల ద్వారా తెలిసింది.

## షూటింగ్లో భారత్కు 20వ ఒలింపిక్ బెర్త్



పారిస్ ఒలింపిక్స్ షూటింగ్ ఈవెంట్లో భారత్కు 20 బెర్త్ ఖరారైంది. రియో డి జనీరోలో జరుగుతున్న చివరి ఒలింపిక్ క్వాలిఫయింగ్ టోర్నీలో మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్లో భారత షూటర్ పలక్ గులియా కాంస్య పతకం సాధించింది. తద్వారా భారత్కు ఒలింపిక్ బెర్త్ ను అందించింది. ఎనిమిది మంది షూటర్లు పోటీపడ్డ ఫైనల్లో ఆసియా క్రీడల స్వర్ణ పతక విజేత, 18 ఏళ్ల హరియాణా అమ్మాయి పలక్ 217.6 పాయింట్లతో మూడో స్థానాన్ని దక్కించుకుంది. భారతికి చెందిన మరో షూటర్ సంయమ్ 176.7 పాయింట్లతో ఐదో స్థానంలో నిలిచింది.

# భీమవరం లో విజయవంతంగా మేమంతా సిద్ధం భారీబహిరంగ సభ....

- పాములపర్రు నుంచి  ఉండి మీదుగా భీమవరం పర్యటన...
- ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై .యస్ జగన్ మోహన్ రెడ్డి....
- జనసముద్రాన్ని తలపించే విధంగా ఉంది మీ భీమవరం
- సభను ఉద్దేశించి మాట్లాడిన వై .యస్ జగన్....




**అక్షరవిజేత,భీమవరం:**
రాష్ట్ర వ్యాప్తంగా వై యస్ జగన్ మొదలు పెట్టిన సిద్ధం సాధికార బస్సు యాత్రాలో భాగంగా నేడు ప.గో జిల్లా భీమవరంలో శాసనసభ్యులు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆద్వర్యంలో సుమారు కొన్ని లక్షలమందితో మేమంతా సిద్ధంసభలోపాల్గొన్నారుఅనంతరం సభను ఉద్దేశించి వై .యస్ జగన్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధిని వివరిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రసంగం రసవత్తరంగా సాగింది. లక్షలాది మంది ప్రజల హర్షద్వానాల మధ్య జగన్ మరింత ఉత్సాహంతో ప్రసంగించారు. ఏ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న స్వయం ఉపాధి రంగం అభివృద్ధి సాధించాలని ఆ దిశగా తాను చేసిన పనులను వివరించారు. ఈ రోజు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో దేశంలో టాప్ 5 లో ఒకటిగా ఉ ందన్నారు. గతంలో ఏ పనికైనా లంచం ఇప్పుడు అటువంటిది లేకుండానే నేరుగా ఇంటికే సంక్షేమం చేరుతోందన్నారు. 2014 కూటమి మళ్లీ వస్తోందని జాగ్రత్తగాఉండాలన్నారు. 2014 లో చంద్రబాబు, దత్తపుత్రుడు, మోడీ ఫోటోలతో క్రింద చంద్రబాబు సంతకంతో ముద్రించిన మేనిఫెస్టో గుర్తుందా అంటూ ఒక్కొక్కటిగా చదివి వినిపిస్తూ ఒక్కటైనా అమలు చేశారా అంటూ ప్రశ్నించారు. అమలు చేయకపోతే ఇలా.. ఇలా, చేతులు ఊపండంటూ హుషారు తెప్పిం చారు.నాలుగేళ్లకొకసారి కార్లు మార్చినట్లు దత్తపుత్రుడు ' భార్యలు మారుస్తున్నాడు ఇదేం అన్యాయం అని దత్తపుత్రుడిని అడిగితే ఆయనకు కూడా ఈ మధ్య బీపీ వస్తుందిఆడవాళ్ల జీవితాలను నాశనం చేయడం, చులకనగా చూడటం తప్పు కాదా?చంద్రబాబుకు నాపై కోపం ఎక్కువ, రాళ్లు వేయండి..అంతమొందించండని పిలుపునిస్తున్నాడు. సంక్షేమ, రైతు రాజ్యాన్ని చంద్రబాబు కూటమి అంతం చేయాలని చూస్తోందని మండిపడ్డారు జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ కూటమి కుట్రలను ప్రజలు అడ్డుకోవాలని పిలుపు నిచ్చారు. ఒక్క జగన్ కు వ్యతిరేకంగా విపక్షాలన్నీ ఒక్కటయ్యాయన్నారు రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవడానికి మీరంతా సిద్ధమేనా యెల్లో, సోషల్ మీడియా అసత్యాల యుద్దాన్ని ఎదుర్కొంటారా సిద్ధమేనా అంటూ జేబుల్లోంచి సెల్ ఫోన్ తీసి వెలుగు నిండేలా టార్చ్ బటన్ నొక్కండని చెప్పడంతో సభా ప్రాంగణం కాంతి మయం అయ్యింది.ఫ్యాను గుర్తుపై రెండు బటన్లు నొక్కి 175 అసెంబ్లీ,25 పార్లమెంట్ స్థానాల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లాలోని వైసీపీ అభ్యర్థులను పరిచయం చేశారు. భీమవరం అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్ పేరు చెప్పగానే ప్రజల జై శ్రీనన్న అని కేరింతలతో సభ ప్రాంగణం అంత మారుమోగింది.

# చింతలపూడి లో ప్రచారం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి ఎలిజా

**అక్షర విజేత:చింతలపూడి:**
రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఇండియా కూటమి బలపరచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వున్నామట్ల ఎలిజా అన్నారు. ఏలూరు జిల్లా చింతలపూడి లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ రాష్ట్రం లో దళితుడిని ముఖ్య మంత్రి ని చేసినఘనత కాంగ్రెస్ పార్టీదేనని మాలమహాసేన అలగా రవికుమార్ అన్నారు.ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థి ఎలీజా ను గెలిపించాలని వామ పక్షాలు పిలుపు నిచ్చాయి.రాజశేఖర్ రెడ్డి తరువాత అంత పెద్ద



ఎత్తున రైతు రుణమాఫీ జరగలేదని, రైతు పక్షపాత పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని ఎలీజా పిలుపు ఇచ్చారు.

# ఎస్సీ సోదరుల దళిత శంఖారావం ఆత్మీయ సమావేశం

**అక్షర విజేత మైలవరం ప్రతినిధి:**
మైలవరం లో మంగళవారం రాత్రి జరిగిన దళిత శంఖారావం సదస్సుకు హాజరైన మైలవరం తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి వసంత వెంకట కృష్ణ ప్రసాద్.సదస్సుకు హాజరైన టీడీపీ సీనియర్ నాయకులు వర్ల రామయ్య, టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు , జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జి అక్కల రామ్మోహన్రావు (గాంధీ), తదితరులు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ , భారతదేశపు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ని గుర్తు చేసుకుంటూ, వారికి ఘన



నివాళులర్పిస్తూ దళిత సోదరులంతా సమర శంఖారావాన్ని పూరించారు.దురహంకార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుట్రపూరిత పాలనను తరిమికొట్టేందుకు దళిత సోదర సోదరీమణులంతా ఏకం కావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు.జై కెపి, జై వసంత, జై చంద్రబాబు, అంటూ నినదించిన అభిమానులు. ఈ కార్యక్రమంలో, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు

# సంక్షేమం తో కూడిన అభివృద్ధికి సహకరించండి



**అక్షర విజేత మైలవరం ప్రతినిధి:**
మైలవరం నియోజకవర్గ బీజేపీ, జనసేన, తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి వసంత వెంకట కృష్ణ ప్రసాదు విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.విజయవాడ రూరల్ సూరాయపాలెం, నల్లకుంట లో తెదేపా కూటమి అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్ ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యే వసంతతో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వీరితో పాటు జనసేన, భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం కుటుంబ సభ్యులందరూ ప్రచారంలో భాగస్వామ్యులయ్యారు.తెదేపా కూటమి అభ్యర్థి, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కామెంట్స్ మహాశక్తి,పథకం18 ఏళ్ళ నిండిన స్త్రీకి ఆడబిడ్డనిధి కింద నెలకు రూ. 1,500లు.తల్లికి వందనం పథకం కింద మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు వున్నా ఒక్కొకరి కీ ఏడాదికి రూ.15,000లు,దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్లు ఉచితం.ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా మహిళలందరి కి టికెట్టు లేని ప్రయాణం.ఆంధ్రప్రదేశ్ లోని నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు.ప్రతి నిరుద్యోగికి యువగళం నిధి కింద నెలకు రూ.3,000లు,అన్నదాత పథకం క్రింద అన్నదాత ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి రైతుకు ఏడాదికి రూ.20,000ల ఆర్థిక సాయం.బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాల అండగా నిలుస్తాము. 50 సం?లకే పింఛన్ ఇవ్వబడును. స్థానిక సంస్థల ఎన్నికలో 24% శాతం వున్న రిజర్వేషన్ 34% శాతానికి పెంచబడును. ముస్లిం, మైనార్టీ కుటుంబాలకు అండగా నిలబడతాము.ఇంటింటికీ మంచినీరు పథకం కింద ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్.ఐదేళ్ళలో పేదల ఆదాయం రెట్టింపు చేసి పేదలను సంపన్నులను చేస్తాము.నాకు, విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) కి మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుకు వేసి ఆశీర్వదించవలసింది గా కోరుతున్నాను.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

# ఆర్‌పిఎఫ్ ఆద్వర్యంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పై అవగాహన కార్యక్రమం

**అక్షర విజేత,పల్నాడు బ్యూరో:**
పిడుగురాళ్ల పట్టణంలో రైల్వే పోలీస్ స్టేషన్ నందు రైల్వే చైల్డ్ హెల్ప్ లైన్ గుంటూరు వారిచే ఆర్పిఎఫ్ పిడుగురాళ్ల కార్యాలయంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలు పిల్లల సమస్యల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల రైల్వే సిఐ నాగార్జునరావు మాట్లాడుతూ రైల్వే ద్వారా పిల్లల అక్రమ రవాణాను ఎలా నిరోధించాలో సూచనలను తెలియజేశారు. రైళ్లలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చిన్నపిల్లలను అక్రమ రవాణా జరగనీయకుండా తగు చర్యలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, స్థానిక ఆటో డ్రైవర్లకు ఆర్పిఎఫ్ సిబ్బందికి తగు జాగ్రత్తలు



తెలియపరిచారు. రైల్వేలో అనుమానితంగా ఎవరైనా చిన్న పిల్లల కిడ్నాప్ లేదా డ్రగ్స్ రవాణా చేస్తున్నారని అనుమానం వచ్చిన వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఆర్పిఎఫ్ సిబ్బంది పిల్లల అక్రమ రవాణాకు సంబంధించి వారి అనుభవాలను పంచుకున్నారు. గుంటూరులోని చైల్డ్ కేస్ వర్కర్లు చైల్డ్ హెల్ప్ డెస్క్ నెం.1098 సేవల గురించి వివరించారు.బాల కార్మికులు,పిల్లల అక్రమ రవాణా పిల్లల భిక్షాటన మొదలైన వాటిని కూడా వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ పి ఎఫ్ . పి జి ఆర్ ఎల్ ఆర్పిఎఫ్ సిబ్బంది , పిజిఆర్ ఎల్ లక్ష్మణ్, కేస్ వర్కర్,హెల్ప్ లైన్ గుంటూరు, చైల్డ్ లైన్ గుంటూరు మహిళా సిబ్బంది ఆటో యూనియన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీటి కష్టాలకు కారణం జగనే

- తాగునీటి పథకాలకు నిధులు విడదల చేయకపోవడంతోనే కష్టాలు
- పట్టణాలతో పాటు గ్రామాల్లో తీవ్ర నీటి ఎద్దడి
- జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో -కన్వీనర్ పెంటేల బాలాజి

**అక్షర విజేత చిలకలూరిపేట:**
ప్రజలకు తాగునీరు అందించటంలో జగన్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, వేసవిలో ఆ ప్రభావం మరింత తీవ్రం గా ఉందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో -కన్వీనర్ పెంటేల బాలాజి విమర్శించారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోకపోవటం, తాగునీటి పథకాలకు నిధులు కేటాయించకపోవడం వల్ల వేసవి ప్రారంభంలోనే ప్రజలకు తాగునీటి కష్టాలు ఏర్పడ్డాయని ఆరోపించారు. ముందస్తు ప్రణాళిక, తగినన్ని నిధులు లేకపోవడంతో చెరువులు నింపుకోలేకపోయారని. వైసీపీ ప్రభుత్వం తాగు నీటి చెరువులను నింపడంలో చేసిన నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారిందన్నారు. తాగు నీరు ఇవ్వండి మహాప్రభో అని ప్రజలు రోడ్డెక్కి ఆందోళన చేయాల్సిన పరిస్థితిని ప్రభుత్వం కల్పించిందని వెల్లడించారు.

**పట్టణాలతో పాటు గ్రామాల్లో తీవ్ర నీటి ఎద్దడి**

పట్టణాలతో పాటు, పల్లెల్లో కూడా నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని బాలాజి స్పష్టం చేశారు. నాదెండ్ల మండలంలోని నాదెండ్ల, గణపవరం, అప్పాపురం, ఎండుగంపాలెం, కనపర్రు,బుక్కాపురం, ఇర్లపాడు,తుబాడు చెరువులు ఎండి పోవడంతో తుర్లపాడు మేజర్ నుంచి చెరువులకు నీరు అందించాలని ప్రజలు ఆందోళనకు దిగిన విషయాన్ని ప్రస్తావించారు. పెరుగుతున్న అవసరాలకు సరిపడా నీరందడం లేదన్నారు. వేసవిలో గుక్కెడు నీటి కోసం పట్టణ ప్రజలు అల్లాడుతున్నారని , జనాభాకనుగుణంగా ఒక్కో వ్యక్తికి సగటున వంద లీటర్లపైన నీరందించాల్సి ఉండగా, ఏ పట్టణంలో కూడా 70 లీటర్ల నీటిని అందించలేకపోతున్నారని మండి పడ్డారు . రక్షిత నీటి పథకాల విస్తరణ గురించి ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదు. పట్టణాల్లో అదనంగా రిజర్వాయర్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు, పైప్‌లైన్ల నిర్మాణానికి నిధులు కేటాయించకుండా మొండిచేయి చూపారని ఆరోపించారు. . పన్నుల వసూళ్లపై చూపిన శ్రద్ధ నీటి సరఫరా మెరుగుదలకు ఏ మాత్రం చూపలేదని, అందుకే ఇటువంటి పరిస్థితి వాటిల్లిందని విమర్శించారు.

**నిధులు రాకే ఇబ్బందులు ...**

జగన్ ప్రభుత్వం తాగునీటి పథకాలకు నిధులు



విడదల చేయకపోవటంతోనే ఇటువంటి పరిస్థితి వాటిల్లిందని బాలాజి ఆరోపించారు. చిలకలూరిపేట లాంటి పట్టణంలో ప్రతి రోజు తాగునీరు ఇచ్చే అవకాశం ఉన్నా.. నిధులు లేక ప్రతి వేసవిలో ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అమృత్ పథకం ద్వారా గుంటూరు కెనాల్ నుంచి పైపులైన్ ద్వారా చెరువులకు నీరు నింపుకోవటానికి అవకాశం ఉందని, కాని ప్రభుత్వం ఇందుకు అవసరమైన రూ. 80 కోట్లు విడదల చేయకపోవడంతో పట్టణ ప్రజలకు శాపంగా మారిందన్నారు. రాష్ట్రంలోనూ, జిల్లాలోని పలు ప్రాంతాల్లోనూ తాగునీటి పథకాలకు నిధులు విడదల చేయకపోవటం వల్లనే వేసవి ఆరంభంలోనే నీటి కష్టాలు మొదలయ్యాయని ఆరోపించారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకొని నీటి ఎద్దడి లేకుండా చూడాలని కోరారు.

# ముస్లింల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

**అక్షర విజేత చిలకలూరిపేట:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ..దేశానికే దిక్సూచిగా నిలిపిన జగనన్న మళ్ళీ అధికారంలోకి తీసుకురావాలని వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహార్ నాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని 29వ వార్డులో మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండెఎండల్ని, వడగాల్పుల్ని సైతం లెక్కచేయకుండా



ఇంటింటిని సందర్శించారు. వార్డు సచివాలయం పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఓటర్లకు కరపత్రాలు అందజేసి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

**అక్షరవిజేత, శ్రీశైలం :**
శ్రీశైల క్షేత్రం లోకకల్యాణం కోసం మంగళవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో ని శ్రీసుబ్రహ్మణ్యస్వామి కుమారస్వామి వారికి విశేష పూజలను నిర్వహించారు. శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేయబడ్డాయి.సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె,నెయ్యి, కొబ్బరినీళ్లు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేకం నిర్వహించడం జరిగింది.

# నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధినీ దోచుకున్న దగాకోరు జగన్ ప్రత్తిపాటి

– భవన నిర్మాణ కార్మికుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ప్రత్తిపాటి







**అక్షర విజేత చిలకలూరిపేట**

రాష్ట్రంలో చివరకు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమనిధిని కూడా దోచుకున్న దగాకోరు పాలకుడు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. వారి సంక్షేమానికి తూట్లు పొడుస్తూ భవననిర్మాణ కార్మికుల ను దయనీయమైన పరిస్థితుల్లోకి నెట్టారని వాపోయిన ఆయన కూటమి ప్రభుత్వం రాగానే వారి ని అన్ని విధాల ఆదుకుంటామన్నారు. మంగళవారం చిలకలూరిపేట ప్రత్తిపాటి గార్డెన్స్‌లో భవన నిర్మాణ కార్మికుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 25లక్షల మంది వరకు ఉన్న భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు జగన్ తీరని అన్యాయం చేశారన్నారు. తన అసమర్థ, చేతగాని విధానాలతో నిర్మాణరంగాన్ని, దానినే నమ్ముకున్న లక్షలమందిని రోడ్డున పడేశారని తూర్పారాబట్టారు. ఇసుక లేక, పనులు దొరక్క ఆత్మహత్యలు చేసుకున్న భవననిర్మాణ కార్మికుల కుటుంబాలను కనీసం ఆదుకోలేదని విచారం వ్యక్తం చేశారు ప్రత్తిపాటి. 2019నుంచి పెండింగ్‌లో పెట్టిన పరిహారాలన్నీ తక్షణమే చెల్లించాలన్న న్యాయమైన డిమాండ్లతో ఆందోళన చేసిన వారికి ఎదురు పోలీసు కేసులు పెట్టించిన నిరంకుశ పాలన జగన్‌ది అని దుయ్యబట్టారు. 2019 నుంచి ప్రమాదాలు, అనారోగ్యాలతో మరణించిన భవన నిర్మాణ కార్మికులనూ మానవతా దృక్పథంతో కూడా ఆదుకోలేదన్నారు. దొడ్డిదారిన కాజేసిన వందల కోట్ల రూపాయల కార్మికుల సొమ్మును తిరిగి వారికి జమచేయాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డు పథకాలన్నీ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల అనంతరం ప్రభుత్వం మారిన తర్వాత వారందరకీ తప్పక మంచిరోజులు వస్తాయన్నా రు ప్రత్తిపాటి.

వారి న్యాయమైన డిమాండ్ నెరవేరేలా చొరవ తీసుకుంటామని వాగ్దానం చేశారు.

# సిఎం జగన్ సమక్షంలో వైసిపిలో చేరిన చింతల పూడి బ్రదర్స్



**అక్షర విజేత,పల్నాడు బ్యూరో:**

పిడుగురాళ్ల పట్టణంలో చింతల పూడి ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత చింతలపూడి శ్రీనివాసరావు,పల్నాడు హాస్పటల్ డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ గురజాల శాసన సభ్యుడు కాసు మహేష్ రెడ్డి ఆద్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చింతలపూడి బ్రదర్స్ మాట్లాడుతూ పల్నాడు ప్రజలు ఇప్పటి వరకు చింతలపూడి బ్రదర్స్ కు వ్యక్తిగతంగా, జనసేన ,టిడిపి పార్టీల పరంగా మా అభివృద్ధికి, రాజకీయ అభివృద్ధికి సహకరించిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు, నాయకులకు, కార్యకర్తలకు పేరు పేరున దన్యవాదాలు తెలిపారు.

మా రాజకీయ జీవితం గురజాల నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలతో ఇక్కడి వరకు వచ్చిన విషయం విధితమే,2019 లో గురజాల నియోజకవర్గంలో జనసేన ఎంఎల్ఏ అభ్యర్థిగా రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టామని, మమ్మల్ని నమ్మి మాకు టికెట్ ఇచ్చిన పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు, రుణం తీర్చుకోలేనిది. నియోజక వర్గంలో మమ్మల్ని ఆదరించిన నాలుగు మండలాల ప్రజలకు నాయకులకు , కార్యకర్తలకు కృత్ఞతలు,మీ ఆదరాభిమానాలు వెలకట్టలేనివి,మరువలేనివని,వై స్ఆర్ సిపి అధ్యక్షుడు సిఎం జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో వైసిపి పార్టీలోచేరడం జరిగిందని మీకు తెలియజేస్తున్నాము. మీ ఆదరాభిమానాలు మాపై ఇలానే కొనసాగాలని మన స్ఫూర్తిగా మిమ్మల్ని కోరుకుంటున్నాము. మా శ్రేయోభిలాషులు, మిత్రులు, అభిమానులు సహకరించాలని మా చేరికను నియోజక వర్గం ప్రజలు పెద్ద మనస్సుతో ఆశీర్వదించి ఆదరించి జయప్రదం చేయాలని విన్నవించుకుంటున్నాము.

మా ట్రస్ట్ కార్యక్రమాలు పార్టీలకు అతీతంగా ముందు ముందు ఇలానే కొనసాగుతాయని అందరికి తెలియజేస్తున్నాము.

# ఇన్నోవేషన్ ప్రోత్సహించినందుకు ఎస్ ఆర్ కే ఆర్ కు రెండు అవార్డులు....

**అక్షర విజేత ,భీమవరం:**

భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఏసిఐసి సెంటర్ కు శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఇంకు బేషన్ సెంటర్ నుండి రెండు అవార్డులు లభించాయని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కేవీ మురళీకృష్ణంరాజు వెల్లడించారు. కళాశాలలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో అటల్ కమ్యూనిటీ ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేశారు . ఏసిఐసి సెంటర్ ఏర్పాటుకు బాగా కృషి చేసినందుకు గాను కళాశాలకు బెస్ట్ స్టార్టప్ ఎకో సిస్టం ఎనేబులర్ అవార్డు, దీనికి కృషి చేసినందుకు గాను సివిల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ నంద్యాల శివ కిషన్ కు వ్యక్తిగత విభాగంలో బెస్ట్ స్టార్టప్ ఎకో సిస్టం ఎనాబులర్ అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఏసీఐసీ సెంటర్ కార్యకలాపాలాల పర్యవేక్షిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ నంద్యాల శివ కిషన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో 2017 లో అటల్ ఇంకిబేసిన్ సెంటర్ ఏర్పాటుచేసింది. అప్పటినుండి ఆ సెంటర్ ద్వారా రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థల్లో ఇన్నోవేషన్ కార్యక్రమాలను ప్రోత్సహిస్తుంది. ఈ సెంటర్ సహకారంతో తమ కళాశాలలో కూడా విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహించడం జరిగింది. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ వార్షిక స్టార్టప్ జాతర కార్యక్రమం లో తమ కళాశాల లో ఇన్నోవేషన్ కార్యక్రమాలు, అంకుర సంస్థల స్థాపన కు గుర్తింపుగా అవార్డు లు అందించారన్నారు.



ఈ అవార్డులు అటల్ ఇన్నోవేషన్ మిషన్ వ్యవస్థాపక డైరెక్టర్ రమణన్ రామనాధన్ కళాశాలకు అందించారని చెప్పారు. నీతి ఆయోగ్ వారి అటల్ ఇన్నోవేషన్ మిషన్ ద్వారా తమ కళాశాలలో స్థాపించే అటల్ కమ్యూనిటీ ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటుకు ఇప్పటికే ఐదు కోట్లు నిధులు మంజూరు అయ్యాయని త్వరలో పూర్తిస్థాయి కార్యక్రమాలు కూడా నిర్వహించి ఇన్నోవేషన్ సెంటర్లను తమ కళాశాల విద్యార్థులకు సిబ్బందికే కాకుండా ఇతర విద్యార్థులకు సిబ్బందికి కూడా అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా శివకిషన్ ను కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణరాజులు అభినందించారు

## పేదల సంక్షేమమే వైఎస్సార్సీపీ లక్ష్యం



**అక్షరవిజేత, రెంటచింతల:**

ఏ రాష్ట్రంలోని పేదల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్సీపీ పాలన సాగిందని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాతృమూర్తి రాములమ్మ, సోదరి నాగమణి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని గోలి గ్రామంలో వారు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరిగాయన్నారు. రాజకీయాలకతీతంగా సంక్షేమ ఫలాలు అన్ని వర్గాలకు అందజేయడం జరిగిందన్నారు. అబివృద్ధి, సంక్షేమాన్ని చూసి రాబోయే ఎన్నికల్లో పిన్నెల్లి కుటుంబానికి అండగా నిలిచి ఎమ్మెల్యేగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ప్రజలు ఆశీర్వదించిచాలని కోరారు. ప్రచారంలో వారి వెంట వైకాపా జిల్లా నాయకులు పూజల రామయ్య, పార్టీ మండల అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి,మోర్తల ఉమా,ఎంపీపీ సంపూర్ణమ్మ పలువురు స్థానిక నేతలు పాల్గొన్నారు.

## అత్యంత ఆనందోత్సాహాలతో అంబేద్కర్ జయంతి



**అక్షర విజేత:చింతలపూడ**

అంబేద్కర్ ఆశయ సాధనకు కలిసి కట్టుగా పనిచేయాలి అని పాత చింతలపూడి అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు తొర్లపాటి బాబు, ముళ్లగిరి నాగేశ్వరావు అన్నారు. 15:04:2024 రాత్రి పాత చింతలపూడి లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ జీవిత చరిత్ర ఒక తెరిచిన పుస్తకమని, నేటి యువత అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తి గా తీసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. రిజర్వేషన్ ఫలాలను అనుభవించినవారు మిగిలిన వారికి చేయూతనివ్వాలని అలా చేసిన నాడే అంబేద్కర్ ఆశయాలను ప్రజలలోకి తీసుకెళ్లిన వారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలువిశ్రాంత డిజిపి పూరీటి విజయానన్ద్, బోడా భూషణం,సంజీవకుమార్ , కాకర్ల సత్యం,వేణు, మొదలగు వారు పాల్గొన్నారు.

## అరకు లోయలో పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీత భారీ ర్యాలీ

– అడుగడుగునా అఖండ స్వాగతం పలికిన ప్రజానీకం



అరకు లోయ, ఏప్రిల్ 16 (అక్షర విజేత) అరకు లోయ పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థిని, మాజీ ఎంపీ కొత్తపల్లి గీత అరకులోయ నియోజకవర్గంలో మంగళవారం. భారీ ర్యాలి నిర్వహించారు. కూటమి పార్లమెంట్ అరుకు అభ్యర్థిగా ప్రచారం చేపట్టడానికి వచ్చిన కొత్తపల్లి గీతకు అరకు నియోజకవర్గ అనంతగిరి మండలం చిలకల గడ్డ గ్రామం వద్ద బిజెపి, టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు అఖండ స్వాగతం పలికారు. కొత్తపల్లి గీత ఎన్నికల ప్రచార భారీ ర్యాలీ చిలకల గడ్డ గ్రామం నుండి అనంతగిరి,అరకు లోయ, గ్రామాల మీదుగా డుంబ్రిగూడ మండలం అరకు సంతబైలు జైపూర్ జంక్షన్ వరకు కొనసాగింది. ఎన్నికల ప్రచార భారీ ర్యాలీ చేపట్టిన అరకులోయ పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీతా కు ప్రజలు అడుగడుగునా అపూర్వ స్వాగతం పలకడమే కాకుండా భారీ విజయం కూటమి దే అంటూ నినాదాలతో హోరెత్తించారు. మాన్య ప్రజానీకంఅఖండ స్వాగతానికి ఉప్పొంగిపోయిన కొత్త పల్లి గీత వారికి ఎక్కడి కక్కడ ధన్యవాదాలు తెలియజేస్తూ కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమిదే విజయం అంటూ విజయ సంకేతానికి చిహ్నంగా విక్టరీ సింబల్ చూపించారు. ర్యాలీ సందర్భంగా అరకు లోయలో కొత్తపల్లి గీత మాట్లాడుతూ కూటమి అభ్యర్థుల గెలుపుతోనే పరిపూర్ణ అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. పార్లమెంట్ అభ్యర్థినిగా తనను, అరకులోయఅసెంబ్లీ ఉమ్మడి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాంగి రాజారావును భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు. వైసీపీ అరాచక రాక్షస పాలనక స్వస్తి పలికి నూతన స్వర్ణ యుగ పాలనకు స్వాగతం పలుకుదామని ప్రజలకు పిలుపునిచ్చారు. కొత్తపల్లి గీత ఎన్నికల ప్రచార భార్యాలీలో ఎన్ డి ఏకూటమి నాయకులు కార్యకర్తలు

## ఉండి లో ...కలవపూడి శివ కు గజమాలలతో ఘన స్వాగతం....

– పలికిన గ్రామస్తులు

– అడుగడుగునా కలవపూడి శివ కు ప్రజలు బ్రహ్మారథం పట్టారు...

– స్వతంత్ర అభ్యర్థి వేటుకూరి వెంకట శివరామరాజుమాజీ ఎమ్మెల్యే( కలవపూడి శివ)...







**అక్షరవిజేత,భీమవరం:**

పశ్చిమగోదావరి జిల్లా టిడిపి కంచుకోట ఉండినియోజకవర్గం లో స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి కలవపూడి శివ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు ఉండి గ్రామంఎన్నికల ప్రచారం నిర్వహించారు కలవపూడి శివకు అశేష జనవాహిని బ్రహ్మారథం పట్టింది. తమ గుండెల్లో కొలువైన అభిమాన నేతను చూసేందుకు ప్రజలు పోటెత్తారు. కలవపూడి శివకు ఘనస్వాగతం పలికేందుకు మండుటెండను సైతం లెక్కచేయక ఉండి గ్రామం మహిళలు,యువతీయువకులు, పిల్లలు, వృద్ధులు జై కలవపూడి శివ రావాలి శివ కావాలిశివఅంటూనినదించారు...దారిపొడవునా మహిళలు గుమ్మడికాయలతో దిష్టితీసి, హారతులుపట్టారు..ప్రేమభిమాలు చూపించిన ఉండి ప్రజలకు కలవపూడి శివ శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలిపారు... ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి కలవపూడి శివ మాట్లాడుతూ.. ఉండి గ్రామంలో నేను చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని గ్రామ ప్రజలు గుర్తుంచుకొని ఎంతో ఆదరణ చూపించారని...ఉండి నియోజకవర్గంలో పేదవారికి ఇళ్ల సమస్య మంచినీటి సమస్య ప్రధానంగా ఉన్నాయని ప్రజలు నామీద ఉంచిన విశ్వాసంతో వాటన్నింటికీ శాశ్వత పరిష్కారంచూపిస్తామన్నారు... 14 ఏళ్ల పాటు ఉండి నియోజకవర్గ ప్రజలతో మమేకమై అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశానని గుర్తుచేసారు... రోడ్లు నిర్మాణం, మంచినీటి వసతి, అలాగే ఆక్వా రైతులకు కరెంటు అందించడం వంటి కార్యక్రమాలు ప్రజల సహకారంతో చేయ్యగలిగానని...వచ్చే ఎన్నికల్లో ప్రజలు తనను ఆదరించి ఓటు వేసి గెలిపిస్తే ఉండి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు

## ముఖ్యమంత్రి జగన్, ప్రభాస్ మనస్తత్వాలు ఇద్దరివి ఒకటే...

– వైసీపీలో చేరిన ప్రభాస్ అభిమానులు...



**అక్షరవిజేత,భీమవరం:** ప్రజలకు సేవలు చేయడంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, ప్రభాస్ మనస్తత్వాలు ఇద్దరివి ఒకటేనని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. సోమవారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రభాస్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఉండి వాసు ఆధ్వర్యంలో ప్రభాస్ అభిమానులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభాస్ నేడు పాన్ ఇండియా స్టార్ అయినప్పటికీ కించెత్తు గర్వం కూడా లేకుండా ఉన్నారని అన్నారు. సినీ ఇండస్ట్రీలో మిత్ర ధర్మానికి ప్రభాస్ ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ప్రభాస్ మన ప్రాంతానికి చెందిన వారు అయినప్పటికీ ఆయన కృషితో నేడు పాన్ ఇండియా స్టార్ గా ఎదిగి మన దేశానికే గర్వకారణంగా నిలిచారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కూడా ప్రజలకు మేలు చేయడంలో ఎప్పుడూ కూడా వెనకడుగు వేయలేదు అన్నారు. అందుకే నేడు పవన్ కళ్యాణ్ అభిమానులు, ఇతర హీరోల అభిమానులు కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా, తనకు అండగా వైసీపీలో చేరుతున్నారని అన్నారు. మనమందరం కలిసి భీమవరం నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందామని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ రాజు,అభిరుచి రఘు తదితరులున్నారు.

# నాటకాల రాజు... నష్టాల పాలన...ఇక మనకొద్దు..!!

**కూటమి గెలుపు తోనే... పల్లె లు "పచ్చ" ధనం..!!**
**మద్యం ద్వారా జగన్ లక్ష కోట్లు లూటీ...**
**– రాష్ట్ర అభివృద్ధి మన ప్రాంతం అభివృద్ధి కావాలంటే చంద్రన్న రావాలి.**





**అక్షర విజేత,ప్యాపిలి:**
అదినేత చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు పేద, మధ్యతరగతి జీవితాల్లో వెలుగులు నింపుతాయని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మద్యం ద్వారా జగన్ లక్ష కోట్లు లూటీచేసాడని, రాష్ట్ర అభివృద్ధి, మన ప్రాంతం అభివృద్ధి కావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారకార్యక్రమంలో కలచట్ల ప్రసాద్, బత్తుల రమేష్ రెడ్డి, ఎస్ సి కాలనీ వెంకటరాముడు, మహేంద్ర, తిమ్మ నాగేంద్ర ఆధ్వర్యంలో కలచట్ల పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో స్థానిక టిడిపి నాయకులు తదితర మండల టిడిపి నాయకులు కార్యకర్తలతో కలసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ టిడిపి నాయకులు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ ఎన్నికల ప్రచారంలో ప్రతి గ్రామంలోఇంటింటికి వెళ్లి టిడీపీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థిమాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతాయని, టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తా మని ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని, అంతేగాకుండా ప్రతి రైతుకు ఏడాదికి పెట్టుబడి ఖర్చు కింద రూ. 20వేల ఆర్థిక సహాయం అం దించే బాధ్యత టీడీపీ తీసుకుంటుందని, రాష్ట్రంలో వైసీపీ విధ్వంస పాలనను అంత మొందించాలని కోరారు. పారిశ్రామికంగా ఏపీ పూర్తిగా వెనకబడిందని, చదువుకున్న యువతకు ఉద్యోగాలు లేక పక్క రాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి ఉందని, రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకే రావడంలో జగన్ రెడ్డి ఘోరంగా విఫలమ య్యారని, మద్యపాన నిషేధం పేరుతో జగన్ రెడ్డి లక్ష కోట్లు లూటీ చేశారని, కల్తీ మద్యంతో వేల మంది మహిళల మంగళ సూత్రాలను తెంచిన వ్యక్తి జగన్ రెడ్డి, జే బ్రాండ్ల ద్వారా దోచుకున్న లక్షల కోట్ల డబ్బును కంటెనర్ల ద్వారా ఎన్నికలు వైసీపీ నాయకులు తరలించారని, మద్యపాన నిషేధం అని చెప్పిన జగన్, అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వమే వైసీపీ నాయకుల ద్వారా మద్యం అమ్మేలా చర్యలు చేపట్టారని, వైసీపీకి ఒక్కసారి ఓటు వేసి అన్ని విధాలుగా తీవ్రంగా నష్టపోయారని, మరోసారి పొరపాటు చేయవద్దని, రాష్ట్ర అభివృద్ధి,మన ప్రాంతం అభివృద్ధికావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, అందుకే ప్రస్తుతం జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించగలరని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి చంద్రపల్లి నాగేశ్వరరావుయాదవ్ , ప్యాపిలి మండల టిడిపి అధ్యక్షుడు గండికోట రామసుబ్బయ్య, మాజీ ఎంపీపీ తొప్పేల శ్రీనివాసులు, జనసేన నాయకులు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కిష్టపాటి చంద్ర, కలచెట్ల సునీల్ , విశ్వనాథ్ యాదవ్, బిజెపి నాయకులు మద్దిలేటి, దబ్బల రామాంజి,గుడిపాడు చిన్నగారెడ్డి,గుడిపాడు రామిరెడ్డి, శీలం భాస్కర్ నాయుడు,భీమన్న జయరాముడు, స్వామి రంగడు,పోతుదొడ్డి పుల్లారెడ్డి, కదిరప్ప, నారాయణ, రవి ,అల్లా బాకాష్, సుంకన్న,రాజశేఖర్, కలచట్ల యన్.సుధాకర్, డైలీ నాగలింగడు, డైలీ నారాయణ, డైలీ జైరాముడు,టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో ఎన్డీఏ కుటమిదే అధికారం

– తోట సీతారామలక్ష్మి.





**అక్షరవిజేత,భీమవరం:**
భీమవరం పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు టిడిపి సీనియర్ నాయకులు మెంటే గోపి ఎద్దు ఏసుపాదం బాతు నరేష్ సమక్షంలో భీమవరం పట్టణం 2 వార్డు నుండి గెడ్డం నరసింహులు 60 మంది అనుచరలు టిడిపిలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి పశ్చిమగోదావరిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి టీడీపీ కండువవేసి ఆహ్వానించారు. ఈసందర్భంగా తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ కోడికత్తి నెత్తిరాయి డ్రామాలతో ప్రజల సానుభూతి పొంది ఎన్నికలలో గెలుపొందాలని చూస్తున్న జగన్ ఎత్తుగడలను ప్రజలు గమనిస్తున్నారని అన్ని రంగాలలో విఫలమైన జగన్ ప్రభుత్వాన్ని గద్దెదింపి ఎన్డిఏ కూటమినకు అధికారం ఇవ్వనున్నారని తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్ బస్సుయాత్రకు ప్రజల నుండి స్పందన కరువడంతో గులకరాయి డ్రామా ఆడుతున్నారని జగన్ సమావేశాలకు ప్రజలకు డబ్బులుఇచ్చి తరలిస్తున్నారని విమర్శించారు. మాజీ వైస్ చైర్మన్ మెంటే గోపి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ అరాచక విధ్వంస పాలనతో విరక్తిచెందిన తటస్తులు టిడిపిలో చేరుతున్నారని టిడిపిలో చేరిన వారంతా త్వరలో జరగనున్న ఎన్నికల ద్వారా చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యేంతవరకు అవిశ్రాంత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు వార్డ్ కమిటీ అధ్యక్షుడు బాతు నరేష్ చెల్లబోయిన సుబ్బారావు చల్లబోయిన గోవింద్ బొక్క సూరిబాబు పాల శ్రీరామదాసు పడమట సోమేశ్వరరావు జంపన ధనరాజ్ మల్లువలస రాము ఎండి ఫిరోజ్ అనపర్తి కృష్ణప్రసాద్ పాలా వెంకటరామకృష్ణ వీరమల్లు ఉమామహేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ ఆటలు ఇక సాగవు మళ్ళి ఈ రోజులకి అంత సమాప్తం....

**– గూ ట్ల పాడు గ్రామంలో నిర్వహించిన టిడిపి జనసేన బిజెపి ఆత్మీయసమావేశం..**
**– సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్ వర్మ అంజిబాబు తదితర నాయకులు...!**



**అక్షర విజేత ,భీమవరం:**
అవినీతి.. అక్రమాలు దోపిడీ, దౌర్జన్యాలు అక్రమాలు కేసుల రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ ప్రభుత్వాన్ని, భీమవరం వైసీపీని తరిమికొట్టాలని నరసాపురం లోక్సభ బిజెపి ఉమ్మడి అభ్యర్థి భూపతి రాజు శ్రీనివాస వర్మ, భీమవరం అసెంబ్లీ జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు( అంజిబాబు) ఓటర్లకు పిలుపునిచ్చారు. భీమవరం రూరల్ మండలం గూట్లపాడు గ్రామంలో సోమవారం రాత్రి జనసేన బిజెపి టిడిపి టిడిపి ఉమ్మడి అభ్యర్థుల తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.. మూడు పార్టీలకు చెందిన నాయకులందరూ హాజరయ్యారు. సమావేశంలో మూడు పార్టీలు నాయకులు వైసీపీ ప్రభుత్వ అవినీతిని, ఎవరు అసెంబ్లీ జోడి చేసుకున్న అక్రమాలు, అభివృద్ధి జాడ లేని పాలనపై ధ్వజమెత్తారు. భీమవరం అసెంబ్లీని అవినీతిలేకుండా..అక్రమకేసులులేకుండా ప్రశాంతమైన పాలననూ మన అంజిబాబు అందించారనిమధ్యజరగబోతున్నాయనినర్సాపురం లోక్ సభ ఉమ్మడి అబ్యర్థి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. ఆయనను ఎన్నుకుంటే భీమవరం గ్రామాలుఅభివృద్ధిచెందుతాయన్నారు.. రానున్న ఎన్నికలు నీతి ,అవినీతికి. అభ్యుద్ధికి,నాశనానికి ,ధర్మం,అధర్మానికి మధ్యజరగబోతున్నాయని అన్నారు. ఈ రాష్ట్రంలో ప్రతి అభివృద్ధి పథకంనిదులన్నీ కేంద్రం యిచ్చినవేనన్నారు..వాటికి ఈ అసమర్థ సీయంతన స్టిక్కర్లువేసుకుని గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. రాష్ట్రం సర్వనాశంచేరన్నారు.. అవినీతి, దౌర్జన్యాలతో నాశనం చేసారని ధ్వజమెత్తారు..భోగస్ సీయంను తరిమికొట్టాలన్నారు.. చంద్రబాబు 15 ఏళ్ళపాటు సియంగా రిష్టాన్ని అభివృద్ధిచేస్తే జగన్ నాశనం చేసారన్నారు.. డ్విక్రా సంఘాలు ఏర్పాచేసి, వారి సంక్షేమం, అభి వృద్ధి చేసారన్నారు.. పవన్ కళ్యాన్ శక్తివంతమైన నాయకుడన్నారు.. ఈ కూటమిని గెలిపించాలని వర్మపిలు పునిచ్చారు..భీమవరంమండలంలో కేంద్రనిధులతో తాగునీటి సమస్యపరిష్కరిస్తానని హామీయిచ్చారు..తీరప్రాంత మత్స్యకారులకు కేంద్రం అమలుచేసిన పథకాలను వివరించారు..తాను,అంజిబాబు కలసి నియోజకవర్గాన్ని ఎంతొ అభివృద్ధిచేస్తామని వర్మ హామీయిచ్చారు.. తాను 2009నుంచి2019 వరకూ ఎమ్మెల్యేగాగ్రామాల అభివృద్ధికి ఎంతోకృషిచేసాననిజనసేన ఉమ్మడి అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు)అన్నారు. నాగిడిపిలెం వంతెన, పంటకాల్వలవరకూ కాల్వర సీసిలైనింగు తో కాలుష్యనివారణ చేసారు..భీమవరం–దొంగపండి, లోసరికీ, నాగిడిపాలెం లవరూ డబల్ రోడ్లునేనేవేసారు..ప్రతిగ్రామంలో చేరువు అభివృబ్ది,సీసీ రోడ్లనిర్మాణంచేయించానన్నారు.. ఈ ప్రభుత్వం తాగునీరునువట్టించుకోలేదు..రోడ్లప్యాచ్ వర్కు చేయలేదన్నారు..గూట్లపాడును పల్లయ్య సహకారంతో ఎంతోఅభివృద్ధి చేయించారన్నారు.. ఈవూరికి మంచినీరు, రోడ్లు అభివృద్ధిచేస్తానన్నారు.. ఆక్వాయూనివర్సిటీ యిక్కడే ఏర్పాటుచేస్తాం, ,మెడికల్ కాలేజీని ఏర్పాటుచేస్తామన్నారు. యింతవరకూ ఈ అసెంబ్లీలొ ప్రతీపనీచేయించుకోవాలంటే ఆ పెద్దాయనను కలవాలంటూ ధ్వజమెత్తారు... సంక్షేమ పథకాలను వివరించారు. గతఎన్నికలలో మారెండు పార్టీలకు 1లక్షా15వేల ఓట్లువచ్చాయన్న విషయాన్నిగుర్తుచేసారు.. మనవేగెలుస్తామన్నారు.. జూన్ 5న విజయోత్సవంచేసుకుందామని అంజిబాబుధీమావ్యక్తంచేసారు..పోలవరం ప్రాజెక్టు, అమరావతి, రిష్ట అభివృద్ధి ఆగిపోయింది..న్యాయానికి,ధర్మానికీ ఓటువేసి,ఈ అవినీతివైసీపీ ప్రభుత్వాన్ని పారద్రోలాలని పిలుపునిచ్చారు.. సిఏడీ సొసైటీ భూముల సమస్యనుప్రత్యేక జీవోద్వారా పరిష్కరించి,భూహక్కు కల్పిస్తామన్నారు.. జిల్లాటీడీపీ అద్యక్షురాలు తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ ఎవరుఎంత అభివృద్ధిచేసారో అందరికీతూలునన్నారు.. గూట్లపాడు తీడీపీకి కంచుకోటఅన్నారు..యిపుడు జనసేనపార్టీ అభిమానులు పెరిగారన్నారు..బీజేపీతో కలసి గ్లాసు,కమలానికి ఓటువేయించాలన్నారు. జనసేన జిల్లాఅధ్యక్షుడు కొటికలపూడి గొవిందరావు( చినబాబు)మాట్లాడుతూ..గూట్లపాడులో రోడ్లు,మంచినీరు సమస్యను అంజిబాబు చేసారన్నారు...వైసిపీ ప్రభుత్వం మురుగుకాల్వలలో చెత్త,తూడు తొలగించలేని దుస్థితి నెలకొందన్నారు. స్వార్థం లేని నాయకుడు ఆయన మాత్రమేనన్నారు ..గ్రామంలో భూ సమస్య పరిష్కరిస్తామన్నారు,. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోళ్ళనాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్ ,భీమవరం వైసీపీని ఓడించటానికి సిద్దంకావాలన్నారు..పీవీ నర్సింహరాజు తర్వాత రోడ్లు,మంచినీరు యిచ్చిన ఘనత అంజిబాబుదేనన్నారు..యిపుడు ఇఆయన్నుగెలిపించాలన్నారుటీడీపీ కోశాధికారి మెంటే పార్థసారధి మాట్లాడుతూ... ఈ ప్రభుత్వంలోరైతులు, వ్యాపారులు, సర్పంచులు, విద్యార్థులు అందరూ యిబ్బందులు పడ్డారు..రైతులకు కష్టాలుపెరిగాయి..దౌర్జన్యాలు, కేసులుపెరిగాయన్నారు..కాబట్టి వైసీపీని తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైనదన్నారు..సినియర్ టీడిపి నేత బర్రే నెహ్రూ నెహ్రూ మాట్లాడుతూ మనమండలగ్రామాలఅభివృద్ధి అంజిబాబే చేసారన్నారు.. ఆక్వాట్రేడర్లుసంఘం అధ్యక్షుడు భీమాలశ్రీరామూర్తి మాట్లాడుతూదోచుకోవటం,దాచుకోవటంతెలీదు...గత రెండుసార్లు అంజిబాబు ఎమ్మెల్యేగా దొంగపండి, భీమవరం రహదార్లను ఎంతో అభివృద్ధిచేసారు..అటువంటివారిని ఎన్నుకోవాలన్నారు.. గూట్లపాడు గ్రామటీడీపీ అద్యక్షుడు ముమ్మిడి మధుసూదన్, బండి మహేష్ కుమార్ తదితరులు మాట్లాడారు. ,

# కూటమి కుట్రలకే వలంటీర్ల రాజీనామా





**అక్షర విజేత,రెంటచింతల:**
మండల వ్యాప్తంగా వలంటీర్ల రాజీనామాలు కొనసాగుతున్నాయి. మంగళవారం మండలంలో ఏకంగా 71 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. ఈ మేరకు వారు రాజీనామాలను ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, ఎంపీడీవో కార్యాలయంలో అందజేశారు.

మండల కేంద్రమైన రెంటచింతలలోని 2,3 సచివాలయాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న 35 మంది వలంటీర్లు రాజీనామా చేయగా,మంచికల్లులో 11 మంది,గోలి,పశర్లపాడు గ్రామాల్లో ఒక్కొక్కరు రాజీనామాలు చేసి సంబంధిత అధికారులకు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా కుల,మత,వర్గ,పార్టీలకతీతంగా నిష్పక్షపాతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి సేవలు చేశామన్నారు. సేవా భావంతో, నిస్వార్థంగా విధులు నిర్వహిస్తున్న తమను కించపరుస్తూ,నిందలు మోపుతున్న కూటమినేతల కుట్రల వైఖరికి నిరసనగా రాజీనామాలు చేసినట్లు తెలిపారు. ప్రతిపక్ష టీడీపీ అవమానకరంగా మాట్లాడి తీవ్ర మానసిక ఇబ్బందులకు గురిచేస్తోందని, దీంతో స్వచ్ఛందంగా రాజీనామా చేసి జగనన్న ప్రభుత్వానికి మద్దతుగా ప్రచారం చేస్తామన్నారు.

తమకు ప్రజల సేవాభాగ్యం కల్పించిన సీఎం జగన్ రుణం తీర్చుకునే అవకాశం ఇప్పుడు వచ్చిందని,మరోసారి ఆయనను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు తమ వంతు పాత్ర పోషిస్తామని వెల్లడించారు.

ఐదేళ్లపాటు తమకు సేవ చేసే అవకాశం ఇచ్చిన జగనన్నకు తాము ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు.

# పొత్తు ఏపీలో.. ప్రచారం తమిళనాడులో.. ఏపీ రాజకీయాల్లో ఇంట్రెస్టింగ్ సీన్

**– తమిళనాడులో ప్రచారానికి పవన్ కళ్యాణ్**
**– తమిళిసై తరుపున ప్రచారానికి పవన్**
**– ఇప్పటికే అన్నామలై తరుపున ప్రచారం చేసిన లోకేష్**

ఏపీ ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. మరో ఒకటి రెండు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుంది. ఆ వెంటనే నామినేషన్ల పర్వం మొదలవుతుంది. ఈ నేపథ్యంలో అభ్యర్థులు అందరూ ప్రచారంలో మునిగి తేలుతున్నారు. ఇక పార్టీల అధినేతలు అందరూ ర్యాలీలతో హోరెత్తిస్తున్నారు. అయితే తమ అభ్యర్థుల కోసం ఆంధ్రప్రదేశ్‌లో ప్రచారం చేయాల్సిన నేతలు పక్క రాష్ట్రాలకు వెళ్తున్నారు. పొరుగు రాష్ట్రాలలో ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితి ఇప్పుడు ఏపీలో నెలకొంది. ఏపీ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కూటమిగా పోటీ చేస్తున్నాయి. ఎన్డీయే కూటమిగా వచ్చే ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాయి. అయితే ఎన్నికల కోసం ఏపీలో ప్రచారం చేయాల్సిన కూటమి నేతలు.. పొత్తుల కారణంగా పొరుగు రాష్ట్రాలకు కూడా వెళ్లి ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలోనే తమిళనాడులో బీజేపీ కోసం పవన్ కళ్యాణ్ ప్రచారం చేయనున్నారు. తెలంగాణ గవర్నర్‌గా పనిచేసిన తమిళిసై సౌందర్‌రాజన్ ప్రస్తుతం తమిళనాడులో జరుగుతున్న ఎన్నికల్లో బీజేపీ తరుపున పోటీ చేస్తున్నారు. చెన్నై దక్షిణం నుంచి కమలం పార్టీ అభ్యర్థిగా తమిళిసై బరిలో ఉన్నారు. అయితే చెన్నై సౌత్‌లో తెలుగువారి ప్రాబల్యం ఎక్కువ. ఈ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎక్కువ మంది తెలుగువారు ఉన్నారు. ఈ క్రమంలోనే తెలుగు ఓటర్ల మదిని గెలుచుకునేందుకు బీజేపీ తరుపున పవన్ కళ్యాణ్ ప్రచారం చేయనున్నారు. తమిళిసైకి మద్దతుగా చెన్నై సౌత్‌లో పవన్ కళ్యాణ్ ప్రచారం చేస్తారు. అలాగే బహిరంగసభలోనూ పాల్గొంటారు. ఇప్పటికే తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై కోసం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తమిళనాడులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తాజాగా తమిళిసై సౌందర్‌రాజన్.. తరుపున పవన్ కళ్యాణ్ ప్రచారం చేస్తారు. ఏపీలో కుదిరిన పొత్తు కారణంగా ఏపీలోని కూటమి నేతలు తమిళనాడులో ప్రచారం చేయడం ఆసక్తికరంగా మారింది. అయితే కమలం పార్టీ అనుసరిస్తున్న వ్యూహం ఏ మేరకు పనిచేస్తుంది.. తమిళనాడులో సెటిలైన తెలుగువారి మది గెలుచుకోవటంలో నారా లోకేష్, పవన్ కళ్యాణ్ ఏ మేరకు సక్సెస్ అవుతారనేది జూన్ నాలుగో తేదీన వెల్లడయ్యే ఫలితాల్లో తేలనుంది.